



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

ఆదివారం 8 ఫిబ్రవరి 2026 5 పేజీలు

### "స్టువర్టుపురం దొంగల మాదిరిగా

# ప్రజలను మోసం చేస్తున్నారు..

### - కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన కేటీఆర్...

### - రోడ్‌షోతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం..

**సూర్య బాన్సువాడ**

కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టువర్టుపురం దొంగల మాదిరి గా ప్రజలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శిం చారు. అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజల నమ్మకాన్ని వంచిస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం బాన్సు వాడ పట్టణంలో నిర్వహించిన రోడ్ షో అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన బహి రంగ సభలో కేటీఆర్ ప్రసంగిస్తూ తాను మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే బాన్సువాడకు మున్సిపాలిటీ హోదా కల్పించానని గుర్తు చేశారు .2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడించేందుకు స్వయం గా రేవంత్ రెడ్డి ప్రచారం చేశార ని, ఇప్పుడు అదే పోచారం కాంగ్రెస్‌లో చేర డం ప్రజల విశ్వాసానికి ఘోర ద్రోహమని మండి పడ్డారు. కేసీఆర్ వెంటే ఉంటానని ప్రమాణాలు చేసిన వారు పార్టీకి వెన్నుపోటు పొడి చారని ఆరోపించారు. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కి కేసీఆర్ ప్రభుత్వం రూ.10 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు (మిగతా 2లో)



# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుంది

### - రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్య,భీమ్‌గల్ :**

రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి విస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని సహస్ర ఫంక్షన్ హాల్ లో ఖనిజాభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్రి అనిల్, కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ లతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ గెలిచి క్లిన్ స్వీప్ చేస్తుందని అన్నారు. గత రెండేండ్ల కాంగ్రెస్ ప్రభు త్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్నారు.ప్రజా పంపిణీలో దేశంలో అగ్రస్థానం లో ఉన్నదని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయ డంక మోగించనుందని మంత్రి తెలిపారు. రెండు సంవత్స రాల రెండు సంవత్సరాల ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలే మున్సిపల్ ఎన్నికలలో ముందుకు తీసుకెళుతుంది అన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు అందించిన దొడ్డు బియ్యం వలన కోట్ల నష్టంతో రాష్ట్రాన్ని అంధకారం లోకి తీసుకెళ్లారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గాల ప్రజలు ఒకే రకం బియ్యం తినాలని దృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్య పథకాన్ని ప్రవేశ పెట్టి దేశంలో పంపిణీ వ్యవస్థలో రాష్ట్రాన్ని అగ్రగా మిగా నిలబడి అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ హయాంలో రైతుల పండించిన పంటలను, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాలలో రైతులు పండించారని ఇందుకు రైతులకు అందించిన సాగునీరం అందించిన ఘనత కాంగ్రెస్ అన్నారు. ఇందుకు నీటిపారుదల శాఖ మంత్రి అయిన నేను లెక్కలతో టిఆర్ఎస్ పార్టీ నాయకులకు వివరాలు వెల్లడిస్తానన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఇక్కడ ఎమ్మెల్యే మంత్రిగా పనిచేసిన వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ కు చేసింది ఏమీ లేదన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీలలో ప్రజలు అందించే విజయంతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమా వేశంలో డిసిసి అధ్యక్షుడు నగేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పాలెపు నరసయ్య, మున్సిపల్ బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత ఇందూరుగా తీర్చిదిద్దుతాం

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇందూరు నగరం 50వ డివిజన్ శివాజీ నగర్‌లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి జగదీష్ కులకర్ణి కి మద్దతుగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్కదానిని కూడా అమలు చేయని చేతగాని, అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలను ఎదుర్కొనే నైతిక హక్కు లేదన్నారు. మన ఇందూర్ -- మన మేయర్ అని భారతీయ జనతా పార్టీ నినాదం వినిపిస్తేనే ఇతర



పార్టీలకు గుబులు పుడుతోందని అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక వర్గానికి భయపడి "ఇందూరు" అనే పేరు కూడా పలకలేని పరిస్థితిలో ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్, మైనార్టీ పార్టీలు, ఎంఐఎం మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని (మిగతా 2లో)



# అభివృద్ధికి ఓటు వేయండి

### - రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ స్వర్ణ యుగం

### - రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ ఆలోచించి అభివృద్ధి కోరుతూ కాంగ్రెస్కు ఓటు వేయాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. శనివారం కామారెడ్డిలో మున్సిపల్ పరిధిలోని 19, 20, 21, 22, 23, 24, 25, వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచార కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. అభివృద్ధికి ఓటు వేయండి అని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇతర పార్టీల అభ్య ర్థులు గెలిస్తే సమన్వయ లోపంతో అభివృద్ధి కుంటుప డుతుం దన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ స్వర్ణ యుగం గా మారుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరోగ్యారంటీలను యుద్ధ ప్రతిపాదికన అమలు చేస్తున్నారని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం, రూ. మహిళలకు గ్యాస్ సిలిండర్ రూ. 500 ల సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి అన్నారు. రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు 6000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తూ



వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారన్నారు. ఉద్యోగ నియమకాలు గత రెండేళ్లలో 51 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగు లకు రేవంత్ రెడ్డి ఆశాజ్యోతి గా నిలిచారన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం మైనార్టీల విద్య ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నార న్నారు. అభివృద్ధి కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ నేరేళ్ల శారద మాట్లాడుతూ నాడు ఇందిరమ్మ పాలనలో మహిళలకు (మిగతా 2లో)



# కాంగ్రెస్ వాళ్ళ మాటలు నమ్మి మరోసారి మోసపోకండి

- ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ చేసిన అభివృద్ధి ఎక్కడుంది - బిఆర్ఎస్ నాయకుల పై పోలీసుల జులుం
- తగ్గించాలి లేకుంటే తప్పవు చర్యలు హెచ్చరిక చేసిన కేటీఆర్
- ప్రపంచ బ్యాంకు ప్రభుత్వం పై వ్యతిరేకంగా ఉత్తరం రాసిన వ్యక్తి ఎమ్మెల్యే మదన్మోహన్
- ఫ్లెక్సీల పై పోజులు తప్ప ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమి లేదు
- ఎల్లారెడ్డి పట్టణంలో తెలంగాణ భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటి రామారావు

**సూర్య ఎల్లారెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి అంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ అంటేనే కెసిఆర్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటి రామారావు అన్నారు. శనివారం రాత్రి ఎల్లారెడ్డి పట్టణంలోని గాంధీచౌక్ చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మాయ మాటలు చెప్పి డబ్బా బిందెలు, క్యాలెండర్లు, ఫ్లెక్సీలు, బాండ్ పేపర్లు, ఏవో కంపెనీల పేరిట మాయమాటలు చెప్పి అభివృద్ధి నా లక్ష్యం అంటూ మీ ముందుకు వచ్చిన ఎమ్మెల్యే మదన్మోహన్ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో చేసిందేమీ లేదని మండిపడ్డారు. గత ప్రభుత్వ పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సుమారు 200 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసిందని 30 పడకల ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చిందని అలాగే ఎల్లారెడ్డి పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా సుందరీకరణకు నిధులు మంజూరు చేసిందని ఎల్లారెడ్డి పట్టణంలో పేద ప్రజల కోసం 300 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఎల్లారెడ్డి పట్టణంలో ప్రజల సంక్షేమం కొరకు ఐదున్నర కోట్ల రూపాయలతో బస్టాండ్ నిర్మాణం చిల్డ్రన్ పార్క్, ఎన్నో పనులు ఎల్లారెడ్డి మెదక్ ప్రధాన రహదారిపై బ్రిడ్జిలు నిర్మాణం బస్తీ దావకానాలు వంటి పనులను, ఎన్నో బిఆర్ఎస్ ప్రభుత్వం, చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రావడానికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మగాడు మొనగాడు రాష్ట్ర సాధనకు ధీరుడు అని గర్వంగా అన్నారు. 200 రూపాయల ఉన్న పెన్షన్ను పేద ప్రజల కోసం రెండు వేల రూపాయలు పెంచిన పేదల పెన్నిధి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పట్టణం అభివృద్ధి చెందాలంటే ఎల్లారెడ్డి మున్సిపల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ తరపున, బరిలో ఉన్న 12 మంది అభ్యర్థులకు తప్పకుండా పార్టీ గుర్తు కారు గుర్తుకు ఓటు వసి 12 కు 12 మందిని గెలిపించాలని ప్రజలకు కార్నర్ సమావేశంలో తెలిపారు. రానున్న రోజుల్లో తప్పకుండా బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, ప్రస్తుతం ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలపై, పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఒక్కొక్కరి సంగతి రానున్న రోజుల్లో చూస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ మాజీ శాసనసభ్యులు జనార్దన్ గౌడ్ ,స్టార్ క్యాంపర్ మనోహర్ రెడ్డి, ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ఏగుల నరసింహులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్త, నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి

## - సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ లు పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో పని చేయాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. అలాగే ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్లు తడ్వాయి శ్రీనివాస్, నర్సింగరావు పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని సూచించారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి చిన్న తప్పిదానికి కూడా అవకాశం లేకుండా విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు మరియు అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన కౌంటింగ్ సిబ్బందికి కల్పించబడిందని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# యథాతథంగా ప్రజావాణి

## - కలెక్టరేట్‌లోని రూమ్ నెంబర్ 25 లో ఫిర్యాదుల స్వీకరణ - అదనపు కలెక్టర్ విక్టర్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యం ఉన్నప్పటికీ, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా కొనసాగుతుందని అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, ప్రజల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో ఉన్న రూమ్ నెంబర్--25లో యథావిధిగా సమర్పించవచ్చని ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# "స్టువర్టుపురం దొంగల మాదిరిగా ప్రజలను మోసం చేస్తున్నారు..

(మొదటి పేజి తరువాయి)

చేసిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని తీవ్రంగా దుయ్యబట్టారు. రూ.2,000 పెన్షన్‌ను రూ.4,000 చేస్తా మని చెప్పి మాట తప్పారని, ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ.2,500 ఎప్పుడు అందిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల ప్రభుత్వ మని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బాన్సువాడలో గులాబీ జెండా ఎగురవేసి బీఆర్ఎస్ శక్తిని మరోసారి నిరూపించాలని కోరారు.కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒకటేనని విమర్శించిన కేటీఆర్, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన 10 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, తులం బంగారం, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలు అన్నీ కనుమరుగయ్యాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, అంజిరెడ్డి, జుబేర్, ధర్మతేజ, నార్ల రత్నకుమార్, ఎలమం చిలి శ్రీనివాసరావు,బోడ చంద ర్, మోచి గణేష్, సాయిబాబా తదితర నాయకులు పాల్గొ న్నారు.

# అభివృద్ధికి ఓటు వేయండి

(మొదటి పేజి తరువాయి)

అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నేడు తెలంగాణలో మళ్లీ అభయహస్తం గ్యారెంటీ ల ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం కేవల మాటలకే పరిమితం కాకుండా చేతల్లో మహిళల ఆర్థిక సామాజిక భద్రతను చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, వాడు కౌన్సిలర్ అభ్యర్థులు స్థానిక కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతి రహిత ఇందూరుగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజి తరువాయి)

ఆరోపించారు. గత పదేళ్ల పాలనలో పెద్ద పెద్ద మాటలు చెప్పినప్పటికీ, ఒక్క నిరుపేద కుటుంబానికి కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అందించలేని చేతకాని మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా పాలనపై మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే హయాంలో అభివృద్ధి లేకుండా అవినీతి కమీషన్లు, కాంట్రాక్టర్లకే ప్రాధాన్యం ఇచ్చారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హిందూ దేవతలను అవమాన పరుస్తున్న పార్టీలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను భారతీయ జనతా పార్టీ ఒక ఛాలెంజ్‌గా స్వీకరించి, మెజార్టీ స్థానాల్లో గెలిచి మేయర్ పీఠాన్ని తప్పకుండా కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కిట్టు పాటిల్ , బాలకృష్ణ , దీపక్ , అల్లాడి రాజు తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు 50వ డివిజన్‌కు చెందిన పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# 19వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా:

## - కాంగ్రెస్ అభ్యర్థిని కట్పల్లి సమంత

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రచారం జోరుగా సాగుతోంది. అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఇందులో భాగంగా 19వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థినీ కట్పల్లి సమంత ఇంటింటి ప్రచారం చేశారు.ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ నుండి నాకు ఓటు వేయాలని అభ్యర్థించారు.నన్ను గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి సయశక్తులా పనిచేస్తానని వివరించారు.19వ డివిజన్ ను అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని కట్పల్లి సమంత హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సహకారం తీసుకొని డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు.కాంగ్రెస్ తోనే నగరం అభివృద్ధి సాధ్యమని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లోని పేదలకు మహిళలకు ఎంతో మేలు చేస్తుంద న్నారు.ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల కోసం అమలు చేస్తుందని పేర్కొ న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో మరింత అభివృద్ధి చెందుతోం దని తెలిపారు.

## చెక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని రైతులకిచ్చిన హామీనినిలబెట్టుకోరా?

# అయితే TRS కు మీకు తేడా ఏమిటి?

**- AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య**

**సూర్య ఇందూర్**




జిల్లాలో నిన్న ప్రజాపాలన ప్రగతి బాట సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా అభివృద్ధి గురించి ఎంతో గంభీరంగా మాట్లాడిన మీరు జిల్లాలో గల చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని ఇచ్చిన హామీని మర్చిపోయారు. మరి మీకు గతంలో పాలించిన ౹=హా కు తేడా ఏమిటని అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పుర్ భూమయ్య అన్నారు. తేదీ 7-2-2026 న జిల్లా కేంద్రంలో గల సాయి నగర్ లోని ఆకుల హనుమంత్ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వేల్పుర్ భూమయ్య మాట్లాడినారు. జిల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఈ జిల్లా నా మదిలోనే ఉందని మాట్లాడిన ముఖ్యమంత్రి గత ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని మేం అధికారంలోకి రాగానే ఎన్ఎస్ఎఫ్ బోధన్ చక్కని పరిశ్రమను తెరిపిస్తామని హామీ ఇచ్చారు అందుకు అసెంబ్లీలో పరిశ్రమల శాఖ మాత్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు చైర్మన్గా సబ్ కమిటీని వేసిన ఆ సబ్ కమిటీ బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, మెట్పల్లి, మెదక్ ఫ్యాక్టరీ లను పరిశీలించి ఇలా అనంతరం ప్రభుత్వానికి తమ నివేదికను సబ్ కమిటీ సమర్పించిందని వరన్నారు. ఈ పరిశ్రమలను తెరిపించడానికి అవకాశాలు ఉన్నాయని ఆ నివేదికలో మేము తెలిపామని సబ్ కమిటీ సభ్యులు మెదక్ ఎమ్మెల్యే గారు శ్రీ మైనంపల్లి రోహిత్ గారు తెలియజేసి నారు అయినా ప్రభుత్వం నివేదిక ను పరిశీలించి వెంటనే తెరిపించేందుకు తగిన కార్యాచరణ చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని భూమయ్య అన్నారు. నిన్న మీరు జిల్లాలో సమస్యల గురించి మాట్లాడిన సందర్భంగా ప్రజా పాలన గురించి మీరు ఎంతో గంభీరంగా మాట్లాడినప్పటికీ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించడంలో జిల్లా రైతుల పట్ల మీ నిర్లక్ష్యం తెలియజేస్తుందని అన్నారు. ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే శ్రీ పి సుదర్శన్ రెడ్డి గారు సైతం చీూఖీ గురించి మర్చిపోయి ఆయిల్ ఫామ్ గురించి మాట్లాడుతున్నారని ఆయిల్ ఫామ్ గురించి మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు కానీ షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడంలో మీ హామీలు అమల్లో నిలువెత్తు నిర్లక్ష్యం కనిపిస్తుందని వరన్నారు. దీనితోపాటు చీజూఖీ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించి దాన్ని బెల్లం కేంద్రంగా మర్చి ప్రభుత్వమే నడిపించాలని భూమయ్య డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతులు అంతా చెరుకును పండించే అలవాటు ఉందని చెరుకు పంట సైతం ఆరుతడి పంట అయినందున చెరుకు పంట పండించే అపారమైన అనుభవం ఉన్న రైతులు ఉన్నారని వారు అన్నారు. ఇప్పటికైనా జిల్లాలో గల రెండు చెక్కర ప్రాక్టీలను తెరిపించాలని రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బి సాయిలు, ఆర్ గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు

## 8వ వార్డులో కొనసాగుతున్న జనసేన అభ్యర్థి ప్రచారం....... నేను గెలిస్తే తిరుమల కి తీసుకెళ్తా

**- అభ్యర్థి హామీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ పురపాలక సంఘం ఎన్నికల్లో వాడు కౌన్సిలర్ల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో భాగంగా స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ 8వ వార్డులో జనసేన తరఫున పోటీ చేస్తున్న లక్ష్మీ నరస గౌడ్ పోటీ ప్రచారంలో ముందంజలో ఉన్నాడు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎనిమిదవ ఎనిమిదవ వార్డు అభివృద్ధికి తాను కృషి చేయడానికి కట్టుబడి ఉన్నానని ప్రజలకు ఏ సమయంలో ఏం అవసరం ఉన్నా తన వద్దకు 24 గంటలు వారికి అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు అంతే కాకుండా ఆయన ప్రత్యేక ఆకర్షణగా తాను గెలిస్తే నా వార్డు ప్రజల్లో ఇంటికి ఒకరు చొప్పున తిరుపతి దర్శనానికి ప్రతి ఏటా తీసుకువెళ్తా నని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా మా వార్డు ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే 24 గంటల్లో సమస్యను పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మహిళా కార్యకర్తలు ఇతర నాయకులు తదితరులు భారీ ఎత్తులో పాల్గొన్నారు.

## టియుసీఐ ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం ముందు ధర్నా

**సూర్య బాల్కొండ**




ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ ఆధ్వర్యంలో బాల్కొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో మరియు ఎమ్మార్వోలకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తన్న మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలుగా కొట్లాడి సాధించుకున్నటు వంటి 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని ఇది కార్మికులకు అన్యాయం చేసే విధంగా ఉందని కార్మికులు సంఘాన్ని పెట్టుకునే హక్కు సంఘటితమయ్యే హక్కు నిరసన చేసే హక్కులపై ఉక్కు పాదం మోపే విధంగా ఉందని కార్మిక సంఘాలన్నీ కూడా పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఈ చట్టాన్ని నవంబర్ 21 2025 నాడు లేబర్ కోడ్లను అమలు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయడం సిగ్గుచేటని తక్షణమే ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది అట్లాగే ఈరోజు విత్తన సవరణ చట్టం ,విద్యుత్ తవరణ చట్టం 2025 ,జి రాంజీ చట్టం ,ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటివి ప్రమాదక రమైన నిర్ణయాలు ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో కార్మిక సంఘం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తుందని హెచ్చరిం చారు కాబట్టి 12 ఫిబ్రవరి 2026 నాడు జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయ వంతం చేయాలని కార్మిక రంగానికి వారు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టియుసీఐ ఏరియా నాయకులు ఎండి నజీర్ నిమ్మల నిఖిల్ లలిత లావణ్య లక్ష్మి విజయలక్ష్మి గంగామణి సరళ సుజాత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజిబివీ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలను ఆరోగ్య శాఖ అధికారులు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో పరీక్షలు చేపట్టారు. విద్యార్థులకు పౌష్టికా హారం అందిస్తే ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల టాయిలెట్స్ గదులను పరిశీలించి తగు జాగ్రత్తలను తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ వేణు గోపాల్, పాఠశాల ప్రిన్సిపాల్ వినోద, ఆరోగ్య శాఖ సిబ్బంది మనీషా, భూదేవి, పద్మ, ఆశ వర్కర్లు అనిత తదితరులు పాల్గొన్నారు.

## వాసవి విద్యార్థిని తపస్వి ప్రతిభ

**- యువతపై సోషల్ మీడియా ప్రభావంపై ఆంగ్లంలో అద్భుత ఉపన్యాసం**

**సూర్య బాన్సువాడ**



బాన్సువాడ వాసవి హై స్కూల్ విద్యార్థిని యండమూరి తపస్విని తన ప్రతిభతో మరోసారి వాసవి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. యువతపై సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై ఆంగ్లంలో చేసిన ఉపన్యాసం తో శ్రోతలను ఆకట్టుకొని ద్వితీయ బహుమతి సాధించింది.ఇటీవల ఒక దినపత్రిక ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో తపస్విని విశేష ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచింది. అనంతరం శనివారం నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో జరిగిన ఫైనల్ స్థాయి పోటీల్లో కూడా తన ప్రతిభను చాటుకొని ద్వితీయ బహుమతిని దక్కించు కుంది. “యువతపై సోషల్ మీడియా ప్రభావం – అవకాశాలా? ప్రమాదాలా?” అనే కోణంలో ఆమె ప్రసంగం సాగింది. సోషల్ మీడియా ద్వారా యువతకు లభిస్తున్న విద్యా అవకాశాలు, సమా చార వేగం, సృజనాత్మకత పెరుగుదల వంటి సానుకూల అంశాలతో పాటు, సమయ వృథా, మానసిక ఒత్తిడి, వ్యసనాల్లా మారుతున్న పరిస్థి తులను స్పష్టమైన ఉదాహరణలతో వివరించింది. ఆంగ్లంలో ఆత్మవిశ్వా సంతో, స్పష్టమైన ఉచ్చారణ తో, భావప్రధానంగా మాట్లాడిన తపస్వి నినిన్యాయనిర్ణేతలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆమె ప్రసంగం యువతలో అవగాహన పెంపొం దించే విధంగా ఉందని అభిప్రాయపడ్డారు. తపస్వినికి లభించిన ఈ విజయంపై వాసవి హై స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యా యులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని జాతీయ స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు

**సూర్య కామారెడ్డి టౌన్**



మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో ఒక్కొక్కరు ఒక్కొక్క రీతిలో... వినూత్నంగా ఓట్లను ఓటర్ల దగ్గరికి వెళ్లి అడగడం జరుగుతుంది... శనివారం రోజున 12వ వార్డు అభ్యర్థి అయినటువంటి కాసర్ల గోదావరి స్వామి ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ భగత్ సింగ్ నగర్ లో ఒక చిన్నారిని ఎత్తుకొని ఓటర్ అభ్యర్థుల దగ్గరికి వెళ్ళి ఓటును అభ్యర్థించారు, ఆ చిన్నారితోని కాసేపు సరదాగా గడిపారు. అందరినీ ఆ చిన్నారి నవ్వులు కురిపించింది జై జై అంటూ, ఈ కార్యక్రమంలో సీనియర్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పలువురు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు .

## అంత్యక్రియాలకు ఆర్థిక సహాయం చేసిన ముత్యాల సునీల్ కుమార్

**సూర్య బాల్కొండ /మెండోరా**



మెండోరా మండల కేంద్రానికి చెందిన మాకూరి పెద్ద లంబు భార్య గంగు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు శనివారం మృతి చెందరు . ఇట్టి విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ వెంటనే స్పందించి, మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి గుర్తించి అయన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మనవియతాను చాటారు. ముత్యాల సునీల్ కుమార్ చేసిన సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు,మెండోరా సర్పంచ్ 50 కేజిలా బియ్యన్ని అందించారు ఈ కార్యక్రమంలో మెండోరా గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి ప్రోత్సాహం అందించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన ఉప్పరి శ్రీనిధి అనే విద్యార్థిని నియోజకవర్గస్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సందర్భంగా, శనివారం టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి బాలికను అభినందించి, ఆమెకు సంబంధించిన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, క్రీడాకారులు ఉన్నారు

## ముగిసిన రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ 50వ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఇటీవల అమ్మవారి కళ్యాణానికి భక్తులు సమర్పించిన ఓడిబియ్యాన్ని వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు గౌడ సంఘ సభ్యులు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి మండల కేంద్రం నుండే కాకుండా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు, వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. ఈకార్యక్రమంలో పట్టణ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# యూరియా బుకింగ్ యాప్ సద్వినియోగం చేసుకోవాలి

## - మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్

**సూర్య నాగిరెడ్డిపేట్**

రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు యూరియా సరఫరాలో పారదర్శకత తీసుకరావడానికి యూరియా బుకింగ్ యాప్ ను కామారెడ్డి జిల్లాలో ఆదివారం నుండి ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు యూరియాను పొందేందుకు తమ మొబైల్ ఫోన్లో ఫర్టిలైజర్ అప్లికేషన్ యాప్ డౌన్లోడ్ చేసుకుని బుక్ చేసుకోవాలని సూచించారు. దీనివల్ల యూరియా సరఫరా సక్రమంగా జరిగి, రైతులకి సమయానికి ఎరువులు అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూరియా కావలసిన రైతులు డీలర్స్, పీఏసిఎస్ వద్ద వేచి చూడాల్సిన అవసరం లేదని, రైతులు ప్రభుత్వ సూచనలు పాటించాలని యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకోవాలన్నారు. యూరియా యాప్ డౌన్లోడ్, సలహాల కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## వైభవంగా చక్రస్నానం

**సూర్య మాక్లూర్**



మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల శ్రీ అపురూప వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారికి చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులకు అర్చకులు వేదమంత్రాల నడుమ చక్రస్నానం నిర్వహించారు. ఉదయం నిత్యవిధి, యాగశాలలో సుదర్శన్ నారసింహ మహోమం, మహాపుర్నహుతి,శ్రీవారికి అవబ్రదం,చక్రతీర్థం,కుంభప్రోక్షణ,సాయంకాలం దేవతోద్వాసనం,శ్రీపుష్పయాగం,ద్వాదశరాదనసప్తవరణం,ధ్వజావరోహణం,ఉత్సవ సమాప్తి,యజమానులకు మహాదశిర్వచనం,ఆ ఆచార్య బుత్విక్ సన్మానం నిర్వహించారు.శనివారంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ ఛైర్మన్ డాక్టర్ అమృత లత తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభాదేవి,సుజాత, వసంత, విజయ,సునీత,సురేందర్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

## TAEOs కామారెడ్డి జిల్లా శాఖ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నేడు అనగా 7 న కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల కేంద్ర కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన టి ఏ ఈ ఓస్ 2026 డైరీ మరియు క్యాలెండర్ కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు మరియు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి మరియు కార్యదర్శి ముల్క నాగరాజు గార్ల చేతుల మీదుగా ఆవిష్కరించబడింది.ఈ కార్యక్రమంలో..టిఎన్జీవోస్ కామా రెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి.కార్యదర్శి ముల్క నాగరాజు.. కోశాధికారి ఎం దేవరాజు..టిఏఈఓ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి..కార్యదర్శి ఎం రాఘవేంద్ర..టిఏఈఓ కేంద్ర సంఘం కోశాధికారి జె శ్రవణ్ కుమార్, టీఎన్జీవోస్ జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు. జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఇంచార్జ్ ఎంపీడీవో

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని కన్నారెడ్డి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ సిబ్బందితో మాట్లాడుతూ.. .ఎంతమంది ఉపాధి కూలీలు పనికి వస్తున్నారు, పనులు ఎంతవరకు వచ్చాయి కూలీలు చేసిన పనులకు సంబంధించిన కొలతలను పరిశీలించారు. తదితర విషయాలను ఉపాధి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, పనులు చేసే చోట ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఉపాధి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇన్ఫినిటీ స్కూల్ లో ఎస్. ఎల్. సి కార్యక్రమం...!

### - ప్రిన్సిపల్ ప్రవీణ జోషి

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గల ఇన్ఫినిటీ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ పాఠశాల విద్యార్థులచే నేడు అదివారం ఎస్ ఎల్ సి కార్యక్ర మాన్ని నిర్వహించను న్నట్లు ప్రిన్సిపాల్ ప్రవీణ జోషి తెలిపారు. పాఠశాల ప్రాంగణం లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5వరకు కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఎస్ ఎల్ సి ప్రోగ్రాం అంటే విద్యార్థి నేతృత్వ సమ్మేళనం అని అన్నారు, విద్యార్థి సంవత్సరం పొడుగునా నేర్చుకున్న విషయాలు సమర్థవంతంగా తల్లిదండ్రులు, వీక్షకుల ముందు ప్రదర్శించే కార్యక్రమం అని చెప్పారు. మామూలుగా సైన్స్ ఫేర్ లో కేవలం సైన్స్ అంశాలు ఉంటాయని, ఎస్ ఎల్ సి లో అన్ని అంశాలు భాషా నైపుణ్యాలు, సాంఘీక శాస్త్ర విషయాలు, సైన్స్ అంశాలు అన్ని ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొనాలని కోరారు

## బాధితురాలికి చరవాణి అందజేసిన ఎస్సై

**సూర్య రెంజల్**




చరవాణి పోగొట్టుకున్న బాధితు రాలికి ఫోను ను అందించినట్లు ఎస్ఐ చంద్ర మోహన్ తెలిపారు. శనివారం రెంజల్ పోలీస్ స్టేషన్లో మండలంలోని బోర్గం గ్రామానికి చెందిన బాధితురాలు తన ఫోను పోగొట్టుకున్నాడు. సిఈ ఐఆర్ యాప్ ద్వారా మీ సేవలో బాధితురాలు ఆన్లైన్లో నమోదు చేయడంతో, పోలీస్ శాఖ వారి సహకారంతో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని, అప్పగించినట్లు తెలిపారు. పోలీసుల సేవలు మరువలేనివని బాధితురాలు కృతజ్ఞతలను తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్,సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్నటువంటి విద్యార్థిని రోడ్డు ప్రమాదం లో మృతి చెందినట్లు స్థానికుల సమాచారం.వివరాల్లోకి వెళితే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న గడిపే లక్ష్మీ అనే విద్యార్థిని బోధన్ మండలం కొపర్గా గ్రామానికి చెందిన విద్యార్థిని, మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో ఉంటూ విద్యను అభ్యసిస్తుందని తెలిపారు. శనివారం విద్యార్థిని కామారెడ్డి జిల్లాలోని నవోదయ ఎంట్రెన్స్ ఎగ్జామ్ కొరకు వెళ్లి, రాసి తిరుగు ప్రయాణంలో కామారెడ్డి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదం గురి కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలిపారని స్థానికుల సమాచారం. కోపర్గా గ్రామానికి చెందిన గడిపే గోపాలరావు కుమార్తె గత రెండు రోజుల కింద హాస్టల్ నుండి ఎంట్రెన్స్ ఎగ్జామ్ కొరకు తల్లిదండ్రులు తీసుకు వెళ్లినట్లు సమాచారం, ద్విచక్ర వాహనానికి గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతోనే విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.విద్యార్థిని ఆత్మకు శాంతి కలగాలని, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఉపాధ్యాయులు, స్థానికులు కోరుకున్నారు.

## సింగల్ ఫేస్ మోటార్లకు సమయపాలన కేటాయించాలి

**సూర్య రెంజల్**



రాబోయే వేసవికాలంని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య రాకుండా సింగల్ ఫేస్ మోటార్లకు సమయపాలన కేటాయించాలని ఆర్డబ్ల్యూఎస్ డిఈ ముని నాయక్ సర్పంచ్ రేమ్మ భానుచందర్ సూచించారు. శనివారం మండలంలోని కల్యాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన మిషన్ భగీరథ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఉన్నటువంటి సింగిల్ ఫేస్ మోటార్లకు సమయపాలన కేటాయించినట్లయితే, నీటి వృధా కాకుండా ఉంటుంద న్నారు.వేసవి కాలంలో గ్రామ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకై మిషన్ భగీరథ మరియు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి వాటర్ ట్యాంకుల్ల ద్వారా సరపర చేసేందుకై ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కమలాకర్, ఎంపీఓ రఫీ అహ్మద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గబ్బర్ సింగ్, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## త్రాగునీటి సమస్య,పారిశుద్ధ్యం లోపం లేకుండా చూడాలి

**సూర్య రెంజల్**



గ్రామంలోని ప్రజలకు త్రాగునీటి మరియు పారిశుద్ధ్యం సమస్యలు లేకుండా చూడాలని సర్పంచ్ ఈరవోయిని మల్లేష్ అన్నారు. రెంజల్ మండలంలోని కూనేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు అవసరమయ్యే త్రాగునీటి సమస్య తలెత్తకుండా మరియు పారిశుద్ధ్యం లోపం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. పలు అభివృద్ధి పనులకు తీర్మానాలను చేపట్టారు. సీసీ డ్రైనేజీలు నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, సిబ్బంది సమయపాలన నిర్ణయం, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేపట్టాలని సమావేశంలో పాలకవర్గ సభ్యులతో కలిసి తీర్మానాలు చేపట్టారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు మృదుల,పార్వతి, రమేష్, షేక్ సయాదా, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, కారోబార్ శేఖర్, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాలకవర్గ సమావేశంలో అభివృద్ధి పనులకు తీర్మానం

**సూర్య రెంజల్**



గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకై పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేపట్టినట్లు సర్పంచ్ బూరుగుపల్లి ధనుంజయ్ తెలిపారు. రెంజల్ మండలంలోని దండిగుట్ట గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సమావేశాన్ని సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి కొరకు పలు పనులకు తీర్మానం చేపట్టడం జరిగిందని, అందులో ముఖ్యంగా పలు కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోర్లను వేయటం కొరకు తీర్మానం చేపట్టినట్ల తెలిపారు. గ్రామంలోని విద్యుత్ దీపాలు మరియు ఇతర కార్యక్రమాలకు కూడా తీర్మానం చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ చరణ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి శిభ శబ్నం, వార్డు సభ్యులు నాగయ్య, రామచందర్, వరలక్ష్మి,జయ, లత సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కిషన్ తండాలో మొదటి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలోని కిషన్ తండాలో దుర్గామాత, సేవాలాల్ మహారాజ్ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం తండాలో ఉదయం నుండి దుర్గామాతకు అభిషేకాలు, పూజ కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య యజ్ఞ-హోమ కార్యక్రమాలను నిర్వహించారు. మందిరం ముందర బోగ్ బండారిని ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ విజయ్, మాజీ సర్పంచ్ జమున, ఉపసర్పంచ్ లతా బాయ్ మోహన్, గ్రామ పెద్దలు ధన్ సింగ్, పీర్ సింగ్, మోహన్, నరేష్, మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# ఎల్పిజి అక్రమ వినియోగంపై వాణిజ్య సంస్థలపై పౌరసరాపరాల అధికారుల దాడులు

## - 49 ఎల్పిజి సిలిండర్ స్వాధీనం!!

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

గృహ ఎల్పీజీ సిలిండర్ల అక్రమ వినియోగం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలగడమే కాకుండా ప్రజా భద్రతకు కూడా తీవ్రమైన ముప్పు జరిగే ప్రమాదం ఉందని సహాయ పౌర సరఫరాల అధికారి డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లైస్) లతో కూడిన రెండు ప్రత్యేక బృందాలు కామారెడ్డి పట్టణం మండల కేంద్రమైన లింగంపేట ప్రాంతాలలోని వివిధ వాణిజ్య సంస్థలపై దాడులు నిర్వహించారు.తనిఖీల సమయంలో,పలు వాణిజ్య సంస్థలు గృహ వినియోగానికి కేటాయించిన ఎల్పీజీ సిలిండర్లను




అక్రమంగా వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు గుర్తించబడింది. ఇది పెట్రోలియం ఉత్పత్తులు (సరఫరా మరియు పంపిణీ నియంత్రణ) కంట్రోల్ ఆర్డర్ నిబంధనలకు,అలాగే అత్యవసర వస్తువుల చట్టం,1955 లోని సెక్షన్ 6A కు విరుద్ధం. దీని నేపథ్యంలో 24 కేసులు నమోదు చేయబడగా,49 గృహ ఎల్పీజీ సిలిండర్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.గృహ ఎల్పీజీ సిలిండర్ల అక్రమ వినియోగం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలగడమే కాకుండా ప్రజా భద్రతకు కూడా తీవ్రమైన ముప్పు ఏర్పడుతు ంది.ఇటువంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు కొనసాగించబడతాయ న్నారు. జిల్లాలో అవసర వస్తువుల అక్రమ మళ్లింపును అరికట్టేందుకు అమలు చర్యలను మరింత కఠినతరం చేయడం జరుగుతుందన్నారు.

# విధుల్లో విద్యుత్ అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరించారాదు

## - మీ భద్రతే మీ కుటుంబానికి శ్రీరామరక్ష - ఎల్లారెడ్డి విద్యుత్ శాఖ అధికారులకు అవగాహన సదస్సు

## -ఎల్లారెడ్డి డివిజనల్ ఎస్ ఈ , డి ఈ లు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో విద్యుత్ అధికారులతో,సిబ్బంది తో వీ కే వి ఫంక్షన్ హాల్ లో శనివారం విద్యుత్ శాఖ అధికారి ఎస్ ఈ , రవీందర్, ఎల్లారెడ్డి విద్యుత్ శాఖ డీఈ విజయ సారథి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు అసిస్టెంట్ లైన్మెన్ ,లైన్మెన్ సబ్ స్టేషన్ లో పనిచేసే విద్యుత్ శాఖ అధికారులు ఎవరైనా సరే విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని విద్యుత్ పట్ల చాలా శ్రద్ధగా విధులు నిర్వహించాలని ఎల్లారెడ్డి సబ్ డివిజనల్ విద్యుత్ శాఖ అధికారి విజయ సారథి తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలోని వికె వి



ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విద్యుత్ శాఖ అధికారులకు భద్రత పట్ల పలు సూచనలు సలహాలు తెలియపరిచారు. విధుల్లో ఉన్నప్పుడు విద్యుత్ తోని జాగ్రత్త పడాలని అధికారులు ఎవరైనా సరే అప్రమత్తంగా ఉండాలని తెలియపరిచారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ వైర్లు పనులు నిర్వహిస్తున్నప్పుడు తప్పకుండా చేతులకు గ్లౌజులు తలకు హెల్మెట్ కాళ్లకు బూట్లు తప్పకుండా ధరించాలని విద్యుత్ నియమాలు పాటించి తమ ప్రాణాలను కూడా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, సబ్ డివిజన్ ఏడిఏ లు సతీష్ రెడ్డి, మల్లేశం, ఏఈ లు ఎల్లారెడ్డి, వెంకటస్వామి నాగిరెడ్డిపేట మండల ఏఈ, నాగరాజు, లింగంపేట్ ఏఈ, ఎల్లారెడ్డి సబ్ డివిజనల్ పనిచేస్తున్న లైన్మెన్ కిష్టయ్య, లైన్మెన్లు జగదీష్ శశికాంత్ రెడ్డి, సురేందర్, గంగాధర్ సూరియా, ఈశ్వర్, సర్పంలు , గ గంగాధర్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించిన డిఎల్పిఓ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో డిఎల్పిఓ ఎల్లారెడ్డి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఆయన శనివారం శెట్పల్లి గ్రామంచాయతిని సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు.గ్రామంలో కోతులు బెడద అధికంగా ఉండడంతో గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ కోతులు పట్టడానికి ఏర్పాటు చేసినటువంటి బోన్లను,కోతులు పట్టే విధానాన్ని డిఎల్పిఓ చూసి సర్పంచ్ ను అభినందించారు. వీరివెంట ఉప సర్పంచ్ మన్నే బాలయ్య,పంచాయతీ కార్య దర్శి రవి,వార్డ్ మెంబర్లు అట్టెం అశోక్, అంజగౌడ్,ఎదురుగట్ల పద్మ,ఎదురుగట్ల లింగాగౌడ్,పిల్లి రుక్మవ్వ,ముదాం ఆంజనేయులు,రాజమణి, పంచాయతీ కార్య దర్శి గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# చిత్తు బొత్తు స్థావరంపై పోలీసుల దాడి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని బొల్లారం గ్రామ శివారులో బహిరంగ ప్రదేశంలో డబ్బులు పందెంగా పెట్టి చిత్తు బొత్తు ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తన సిబ్బందితో కలిసి చిత్తు బొత్తు స్థావరం పై దాడి చేసి 6గురు వ్యక్తులను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ. 14,250 నగదు, 7 మొబైల్ ఫోన్లు 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని చిత్తు బొత్తు ఆడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. మండలంలో ఎవరైనా జూదం పేకాట ఆడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# హోటళ్లపై సివిల్ సప్లై అధికారుల దాడులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని పలు హోటళ్లపై శనివారం సివిల్ సప్లై ధికారులు దాడులకు పాల్పడ్డా రు.నిబంధనలకు విరుద్ధంగా హోటల్లో గృహ అవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్లు అక్రమంగా వినియోగిస్తున్నారని సమాచారం



మేరకు హోటల్లలో తనిఖీ చేయగా 18 డొమెస్టిక్ సిలిండర్లు బయటపడడ ంతో వాటిని వారు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సివిల్ సప్లై ఏఎస్ఓ స్వామి మాట్లాడుతూ హోటల్ యజమానులు కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వినియోగించాలని ఇంటి నిర్వహణ కోసం వాడే సిలిండర్లను వాడవద్దని వాడడం చట్ట రీత్యా నేరమన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో డీటీలు సురేష్,షరీఫ్,పౌరసరఫర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఎంపిఓ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్ర ంలో శనివారం చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఎంపీఓ మలహరి పరిశీ లించారు. గత కొద్ది రోజులుగా గ్రామ సర్పంచ్ కొడ రవీందర్ లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రతి కాలనీలో మురికి కాలువ లు శుభ్రం చేసే కార్యక్ర మం చేపట్టారు. అందులో భాగంగానే ఎంపీవో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు.వీరి వెంట ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్,ఈవో శ్రావణ్ కుమార్,వార్డ్ మెంబర్ గుండా బాలకిషన్,పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం జిల్లా పంచాయతీ అధికారి మురళి సందర్శించి పంచాయితీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ నిధులు రేపాటి వరకు జమ కానున్న నేపథ్యంలో తొందరగా చెల్లింపులు చేయాలని టెలి కాన్ఫరెన్స్ లో ఎంపీవో లకు వివరించారు. అలాగే ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి పన్నుల వసూలుకై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని పంచాయతీ సెక్రెటరీ మహేష్ గౌడు కు సూచించారు.

# 8వ వార్డులో కొనసాగుతున్న జనసేన అభ్యర్థి ప్రచారం...... నేను గెలిస్తే తిరుమల కి తీసుకెళ్తా

## - అభ్యర్థి హామీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణ పురపాలక సంఘం ఎన్నికల్లో వాడు కౌన్సిలర్ల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో భాగంగా స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ 8వ వార్డులో జనసేన తరపున పోటీ చేస్తున్న లక్ష్మీ నరస గౌడ్ పోటీ ప్రచారంలో ముందంజలో ఉన్నాడు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎనిమిదవ ఎనిమిదవ వార్డు అభివృద్ధికి తాను కృషి చేయడా నికి కట్టుబడి ఉన్నానని ప్రజలకు ఏ సమయంలో ఏం అవసరం ఉన్నా తన వద్దకు 24 గంటలు వారికి అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు అంతే కాకుండా ఆయన ప్రత్యేక ఆకర్షణగా తాను గెలిస్తే నా వార్డు ప్రజల్లో ఇంటికి ఒకరు చొప్పున తిరుపతి దర్శనానికి ప్రతి ఏటా తీసుకువెళ్తా నని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా మా వార్డు ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకవస్తే 24 గంటల్లో సమస్యను పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మహిళా కార్యకర్తలు ఇతర నాయకులు తదితరులు భారీ ఎత్తులో పాల్గొన్నారు.

# క్రీడాకారునికి ప్రోత్సాహం అందించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రానికి చెందిన ఉప్పరి శ్రీనిధి అనే విద్యార్థిని నియోజకవర్గస్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సందర్భంగా, శనివారం టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి బాలికను అభినందించి, ఆమెకు సంబంధించిన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, క్రీడాకారులు ఉన్నారు

# ముగిసిన రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ 50వ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా ముగి సాయి. ఈ సందర్భంగా ఇటీవ ల అమ్మవారి కళ్యాణానికి భక్తులు సమర్పించిన ఒడిబియ్యాన్ని వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. అంతకుముందు గౌడ సంఘ సభ్యులు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి మండల కేంద్రం నుండే కాకుండా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు, వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. ఈకార్యక్ర మంలో పట్టణ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**

ముప్కాల్ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలను ఆరోగ్య శాఖ అధికారులు నిర్వహించారు.